www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

గురువారం, 16.05.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 215

## బ్రిటన్ పార్లమెంట్ బరిలో తెలంగాణ బిడ్డ

- లేబర్ పార్టీ అభ్యర్థిగా ఉదయ్ నాగరాజు పోటీ
- సొంత ఊరు ఉమ్మడి కరీంనగర్ కోహెడ మండలం శనిగరం
- అంతర్జాతీయ వక్తగా, రచయితగా రాణిస్తున్న ఉదయ్

**విశాలభారతి,వెబ్ డెస్క్:**




బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి తెలంగాణ బిడ్డ ఎంపిక య్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలుస్తున్నాడు. ఈ మేరకు లేబర్ పార్టీ 'నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ పార్లమెంటరీ కాండిడేట్‌గా ఆ పార్టీ ప్రకటించింది. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ నియోజకవర్గం కొత్తగా ఏర్పడింది. ప్రస్తుతం బ్రిటన్‌లో ఎన్నికల హడావిడి మొదలయింది.రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ పాలస్తీనా సంఘర్షణ, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలోఈ ఎన్నికల మిగతా 2లో

## జూన్ 2 నుంచి హైదరాబాద్ మనదే!



- ఉద్యోగుల కేటాయింపు, ఆస్తులు, అప్పులపై ఫోకస్ పెట్టండి
- ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు రానివ్వొద్దు
- 18న కేబినెట్ సమావేశం
- ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశాలు
- మంత్రులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో పునర్విభజనకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఉద్యోగుల కేటాయింపు మొదలుకొని ఆస్తులు, అప్పుల పంపిణీకి సంబంధించిన పెండింగ్ అంశాలపై నివేదిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. బుధవారం (మే 15) మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. షెడ్యూలు 9, షెడ్యూలు 10 లో ఉన్న సంస్థలు, కార్పొరేషన్లకు సంబంధించిన పంపిణీ ఇంకా పూర్తి కాలేదు. పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. విద్యుత్తు సంస్థల బకాయిలు ఇంకా తేలలేదు. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు సామరస్యంగా పరిష్కరించుకునేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి అంశాలు పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలని, పీటముడి పడిన అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా తదుపరి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు.

### ఇక ఆ భవనాలు తెలంగాణ ఆధీనంలోకి - రేవంత్

పదేండ్లు పూర్తి కానుండటంతో పునర్విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనుంది. ఈ పదేండ్ల కాలానికిఏపీకి కేటాయించిన లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ వంటి భవనాలను జూన్ 2 తర్వాత రాష్ట్ర అధీనంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పునర్విభజన చట్ట ప్రకారం పెండింగ్ లో ఉన్న అంశాలు, ఇప్పటి వరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదికను తయారు చేయాలని ఆదేశించారు.

### ఈనెల 18న కేబినెట్ భేటీ

ఈ నెల 18వ తేదీన శనివారం రాష్ట్ర కేబినేట్ సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అందులో రాష్ట్ర పునర్విభజన చట్టంలో పెండింగ్లో ఉన్న అంశాలు, ఏపీతో పీటముడిగా ఉన్న అంశాలను చర్చించనున్నారు. వీటితో పాటు రైతుల రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికపై చర్చించనున్నారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగియటంతో ముఖ్యమంత్రి ప్రజా పాలనపై దృష్టి కేంద్రీకరించారు

## ఆంధ్రప్రదేశ్ అల్లర్లపై ఈసీ సీరియస్

- ఢిల్లీకి రావాలని సీఎస్, డీజీపీకి ఆదేశం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు ఈసీ సమన్లు
- కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్:**



ఏపీలోని పల్నాడు, చంద్రగిరి సహా పలు చోట్ల జరిగిన హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు ఈసీ సమన్లు జారీ చేసింది. పోలింగ్ తర్వాత హింసాత్మక ఘటనలపై వివరణ కోరింది. వ్యక్తిగతంగా వివరణ ఇవ్వాలని సీఎస్, డీజీపీని ఆదేశించింది. హింసాత్మక ఘటనలు జరుగుతాయని ముందే హెచ్చరికలు ఉన్నా పోలింగ్ రోజు అంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారని ఈసీ ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశించింది. ఈమేరకు ఇద్దరు అధికారులు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్కు వివరణ ఇవ్వనున్నారు. పలనాడులో స్వయంగా పర్యటించిన ఏపీ ప్రత్యేక మిగతా 2లో

## నేడు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు

- రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా ఆందోళనలు
- సన్నవడ్లకే 500 బోనస్ అనడం మోసం
- తెలంగాణలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లే పండిస్తారు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రైతు బంధు, పంట బోనస్ లాంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ టార్గెట్ చేసింది. మొదట ఆరు గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డిన విమర్శించారు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు. ఆపై లోక్ సభ ఎన్నికలు రాగానే రైతు సమస్యలను లేవనెత్తుతూ కేసీఆర్ పొలం బాట పట్టి రైతులను పరామర్శించారు. తాజాగా కాంగ్రెస్ సర్కార్ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. గురువారం (మే 16న) రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు కేసీఆర్ పిలుపునిచ్చారు.

### లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎందుకు చెప్పలేదు?

ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కు తుక్కు చేసేవాళ్లు అన్నారు. ఇప్పటికీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై చాలా ఆగ్రహంతోనే ఉన్నారు. అసలే రైతు బంధు ఇయ్యక, రైతు భరోసా కూడా ఇయ్యకుండా రైతాంగాన్ని కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని విమర్శించారు. రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నిరసన చేపట్టాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ రైతుల కోసం పోరాడుతుందని, పార్టీ కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలని గులాబీ బాస్ కేసీఆర్ బుధవారం నాడు పిలుపునిచ్చారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనకుండా నిర్లక్ష్యం చేస్తూ రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏడిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర రైతులకు భరోసా కల్పించడానికి ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బీఆర్ఎస్ శ్రేణులు పోయి రైతులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

### సన్న వడ్లకు అనడం రైతుల్ని మోసం చేయడమే

పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని.. ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ అనడం రైతులను మరోసారి వంచించడం, మోసం చేయడమేనని కేసీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో 90 శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం సన్న వడ్లకే బోనస్ ఎట్లా ప్రకటిస్తదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ప్రకటన ద్వారా రాష్ట్ర రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందన్నారు. ఓట్లు పడంగానే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిపోయింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## చిన్నపార్టీలను నమ్మొద్దు

- అవి ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీలో విలీనమవుతాయి
- ఉద్ధవ్ శివసేన అంతం కాక తప్పదు
- అణగారిన వర్గాలకు నేను చౌకీదార్
- ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



ప్రధాని నరేంద్రమోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల తర్వాత చిన్నచిన్న ప్రతిపక్షాలు అన్నీ కూడా కాంగ్రెస్‌లో విలీనం అవుతాయని అన్నారు. కాంగ్రెస్ దారిలో వెళ్లడం ప్రమాదకమని ఆయన ఈ రోజు ఓటర్లను హెచ్చరించారు. మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. శివసేన(ఉద్ధవ్ ఠాక్రే) పార్టీని ఉద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ దారిలో పయనించడం ప్రారంభించిన ఉద్ధవ్ ఠాక్రే శివసేన అంతం అవుతుందని, ఇదే విషయాన్ని బాలా సాహెబ్ ఠాక్రే కూడా విశ్వసించారని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ ముందు మోకరిల్లిన శివసేన డూప్లికేట్‌ని శిక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల తర్వాత చిన్న పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అవుతాయని మోడీ అన్నారు. అణగారిన వర్గాలకు తాను చౌకీదార్ అని చెప్పారు. మతప్రాతిపదికన బడ్జెట్‌ని విభజించడం ప్రమాదకరమని, కానీ కాంగ్రెస్ మాత్రం మైనారిటీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటుందని ప్రధాని ఆరోపించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటులో శివసేన రెండుగా విడిపోయింది. మెజారిటీ ఎమ్మెల్యేలు షిండే వైపు ఉండటంతో ఆయనదే నిజమైన శివసేన అని ఎన్నికల సంఘం తేల్చింది. ఇదిలా ఉంటే ఎన్సీపీలో అజిత్ పవార్ తిరుగుబాటు కారణంగా శరద్ పవార్ పార్టీ కూడా చీలిపోయింది. శివసేన లాగే మెజారిటీ నాయకులు అజిత్ పవార్ వైపు నిలబడ్డారు. ఈ రెండు పక్షాలు కూడా బీజేపీతో ఎన్డీయే కూటమిలో ఉన్నాయి. మరోవైపు ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్ కాంగ్రెస్ పార్టీలో జతకట్టి ఇండియా కూటమిలో ఉన్నారు.

## భూమా అఖిలప్రియ బాడీగార్డ్ పై దాడి

- కారుతో ఢీకొట్టించి హత్యాయత్నం
- ఏవీ సుబ్బారెడ్డి పనేనా?



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో దారుణం జరిగింది. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ బాడీగార్డ్ నిఖిల్‌పై హత్యాయత్నం కలకలంరేపింది. మంగళవారం అర్ధ రాత్రి దాటిన తర్వాత.. అఖిలప్రియ ఇంటి ముందు నిఖిల్ నిలబడి ఉన్నాడు. మిగతా 2లో

### కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు

## ప్రత్యామ్నాయం బీజేపినే



- రేవంత్ అబద్ధాలు మానుకోవాలి
- కాంగ్రెస్ గ్యారంటీలను అమలు చేయట్లేదు
- అర్బన్ ప్రాంతాల్లో ఓటర్ల లిస్ట్ సంస్కరించాల్సి ఉంది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 0లో

## ప్రశ్నించెటోన్ని గెలిపించండి

- ఇప్పుడు కావాల్సింది ధిక్కార స్వరమే
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్రశ్నిస్తేనే పథకాలు
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించింది
- ఉద్యోగులకు బీఆర్ఎస్ ఎంతో మేలు చేసింది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఇవాళ కావాల్సింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. రావాల్సింది ప్రశ్నించే స్వరాలు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రశ్నించే రాకేశ్‌రెడ్డి వంటి ఉత్సాహవంతుడు, మిగతా 2లో



విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్


## బ్రిటన్ పార్లమెంట్ బరిలో తెలంగాణ బిడ్డ

మొదటిపేజీ తరువాయి

మీద ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది. కాగా, శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు హనుమంత రావు, నిర్మలాదేవి దంపతుల కుమారుడు ఉదయ్. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వం కలిగి ఉండే ఉదయ్ అంచెలంచెలుగా ఎదిగారు. బ్రిటన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పీజీ చేసారు. భావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావాన్ని ముందుగానే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ అనేథింక్‌ట్యాంక్‌ను నెలకొల్పారు. అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. క్షేత్రస్థాయి సమస్యలపైన ఉదయ్‌కు మంచి పట్టు ఉంది. స్కూల్ గవర్నర్‌గా, వాలంటీర్‌గా, రాజకీయ ప్రచారకుడిగా దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచారంలో పాల్గొంటూ సామాన్యుల కష్టాలపై మంచి అవగాహన సాధించారు. వచ్చే ఎన్నికల్లో లేబర్ పార్టీ అధికారంలోకి వస్తుందని పలు సర్వేలు తేల్చి చెబుతున్నాయి. దీంతో తెలుగు ముద్దు బిడ్డ ఉదయ్ కూడా బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తున్నది.

## ప్రశ్నించేటోళ్ని గెలిపించండి

మొదటిపేజీ తరువాయి

యువకుడైన వ్యక్తి శాసనమండలికి ఎన్నిక కావాలని తెలిపారు. నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై పార్టీ నాయకులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నల్గొండఖమ్మంవరంగల్ ఉమ్మడి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత నాలుగు పర్యాయాలు తమకు అవకాశమిచ్చారని కేటీఆర్ అన్నారు. గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారని.. రావాల్సిన ఉద్యోగాలు, వసతుల విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వంచించిందో చూస్తూనే ఉన్నారని.. తొమ్మిదిన్నరేండ్లలో విద్యా వ్యాప్తికి, మౌళిక వసతుల కల్పనకు పనిచేసిందో చూశారని పేర్కొన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు, ప్రతి జిల్లాలో విద్యావ్యాప్తికి, విద్యావంతుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కేసీఆర్ ప్రభుత్వం పనిచేసిందని తెలిపారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు దేశంలోనే అత్యధికంగా పే స్కేలు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన 30 వేల ఉద్యోగాలు తానే ఇచ్చానని రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని విమర్శించారు. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా, ఒక్క పరీక్ష నిర్వహించకుండా 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ రెడ్డి బొంకుతున్నారని ఎద్దేవా చేశారు. గెలిచిన ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఈప్రభుత్వానికి ఐదు నెలల కాలపరిమితి ముగిసిందని.. ఇంకా ఆరేడు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలు కావాల్సి ఉందన్నారు. ఈ ఉద్యోగాలు భర్తీ కావాలంటే.. ప్రశ్నించే గొంతు ఉండాలి, ప్రశ్నించే పార్టీ ఉండాలని స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం జరగాలి, విద్యావంతులకు న్యాయం జరగాలంటే.. ప్రశ్నించే రాకేశ్ రెడ్డి ఉత్సాహవంతుడైన యువకుడు శాసనమండలిలోకి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేయకుండా, అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలను పక్కనబెట్టి.. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రైతుల నుంచి ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని.. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటాలుకు మూడు, మూడున్నర కిలోల తరుగు తీసేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. తరుగు విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏమేమీ మాట్లాడారో సామాజిక మాధ్యమాల్లో ఉన్నాయని అన్నారు. ఆనాడు వాళ్లు చెప్పిన దాని ప్రకారం.. ఎట్టిపరిస్థితుల్లో రైతుకు అన్యాయం చేయకుండా.. తరుగు లేకుండా ధాన్యం కొనాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేయడం లేదని కామారెడ్డి జిల్లా, నిర్మల్ జిల్లా లక్ష్మణ్‌చందాలో రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లో ధాన్యం బస్తాలతోనే నిరసన తెలిపారని తెలిపారు. వరంగల్ జాతీయరహదారిపై ధర్నా చేయడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయని పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేటలో వరిధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ధర్నా చేశారని చెప్పారు. కేవలం నాలుగు జిల్లాలల్లో మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల రైతులు గత 25, 30 రోజులుగా ధాన్యం తెచ్చిన తర్వాత కూడా కొనుగోలు చేయకుండా, అధికారులు పట్టించుకోకపోవడంతో దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజకీయాలను పక్కనబెట్టి.. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా దాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తరుగు లేకుండా కొనుగోలు చేయాలని.. వెంటనే కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతన్నల తరఫున ప్రశ్నించడమే కాకుండా.. అవసరమైతే రోడ్డెక్కి.. పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని టీఆర్ హెచ్చరించారు. రైతులు ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని.. మీ తరఫున కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ యంత్రాంగం మొత్తం ఉందని ధైర్యం చెప్పారు. రైతులు ఎప్పుడు పిలిచినా.. ఎక్కడికి పిలిచినా వస్తామని అన్నారు. రైతులకు న్యాయం జరిగేవరకు వాళ్ల తరఫున ఉంటామని తెలిపారు. రైతులకు రుణమాఫీ జరిగే వరకు, పంట బోనస్ వచ్చే వరకు, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ప్రజల తరఫున, రైతుల తరఫున నిలబడి మాట్లాడతామని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని, ఎవరూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు.



## ఆంధ్రప్రదేశ్ అల్లర్లపై ఈసీ సీరియస్




మొదటిపేజీ తరువాయి

అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా ఈ అంశాలను నేరుగా సీఈసీకి నివేదించారు. తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆవరణలో వైసీపీ నాయకులు మారణాయుధాలతో రెచ్చిపోయారు. ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించేందుకు వచ్చిన చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం చేశారు. చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆయన కుమారుడు, ప్రస్తుతం పార్టీ అభ్యర్థి మోహిత్‌రెడ్డిల అనుచరులు సమ్మెట, కర్రలు, రాళ్లు, బీరు సీసాలతో దాడులు చేస్తూ వీరంగం సృష్టించారు. నానితోపాటు ఆయన డ్రైవర్, గన్‌మెన్లపై ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడిలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులతో విధ్వంసం సృష్టించారు. తన కారుపై ఎవరో రాయి వేశారనే నెపంతో టీడీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. కారంపూడి మీదుగా వెళ్తుండగా ఆయన కాన్వాయ్‌లోని ఓ కారుపై గుర్తుతెలియని వ్యక్తి రాయి విసిరాడనే నెపంతో ఆగ్రహంతో ఊగిపోయారు. కార్లలో ఉన్న వైసీపీ గూండాలు కర్రలు, కత్తులు, రాడ్లు బయటకు తీసి టీడీపీ కార్యాలయంలోకి దూసుకెళ్లి సాగాగ్రిని ధ్వంసం చేశారు. దుకాణదారులపైనా వైసీపీ మూకలు దాడులకు తెగబడ్డారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నికల ముందు అన్నట్లుగానే విధ్వంసకాండను సృష్టించారు. తాడిపత్రిని యుద్ధభూమిగా మార్చారు. తాడిపత్రిలోని చింతలరాయుని పాళెంలో ఉన్న వైసీపీ ఏజెంట్లు టీడీపీ ఏజెంట్లపై దాడికి దిగారు. అంతలో టీడీపీ నాయకుడు సూర్యముని అనుచరులు వైసీపీ ఏజెంట్ సంజీవను నిలదీయగా అతను ఎమ్మెల్యే పెద్దారెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. ఎమ్మెల్యే తన అనుచరులతో సూర్యముని ఇంటి వద్దకు వెళ్లి రాళ్లదాడికి దిగారు. స్పెషల్ కమాండెంట్ శ్రీనివాసరావు బలగాలతో వెళ్లి అల్లరి మూకలను చెదరగొట్టారు. వైసీపీ మూకల దాడిలో ఆయనతోపాటు పట్టణ సీఐ మురళీకృష్ణకు తీవ్రగాయాలయ్యాయి. ఆ తరువాత ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోకి చేరుకోగా, అక్కడ దాడికి పక్కా వ్యూహంతో ఉన్న వైసీపీ వర్గీయులు ట్రాక్టర్లతో రాళ్లను తెప్పించుకుని టీడీపీ వారిపైకి విసిరారు. టీడీపీ వర్గీయులపై బాణసంచా పేల్చారు. కేంద్ర బలగాలు రంగ ప్రవేశం చేసి అల్లరి మూకలను చెదరగొట్టాయి.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయం బీజేపినే

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయం కమలం పార్టీనేనని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడుగడుగునా నిలదీస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీపై ఇష్టం వచ్చినట్లు సీఎం రేవంత్ మాట్లాడారని, ఇప్పటికైనా అబద్ధాలు మానుకోవాలి హితవు పలికారు. హైదరాబాద్లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయట్లేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించట్లేదని అన్నారు. పెళ్లి చేసుకుంటే తులం బంగారం ఇస్తామన్నారుని, ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. హామీలపై అడుగడుగునా కాంగ్రెస్‌ను నిలదీస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రధాని మోదీపై ఇష్టం వచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, ఇప్పటికైనా అబద్ధాలు మానుకోవాలి సూచించారు.అర్బన్ ప్రాంతాల్లో ఓటర్ల లిస్టును సంస్కరించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్, మల్కాజిగిరి, హైదరాబాద్, చేవెళ్ల లోక్సభ నియోజకవర్గాల్లో ఓటర్ లిస్టును సంస్కరించాలని గతంలో పలుమార్లు జిల్లా ఎన్నికల అధికారులకు తెలియజేశామని పేర్కొన్నారు. ఎన్నికలకు రెండు రోజుల ముందు ఒక్కొక్క నియోజకవర్గాల్లో దాదాపు 20 వేల ఓట్లు అధికారులు తొలగించారని ఆరోపించారు. దీనిపై గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేయనున్నామని తెలిపారు. బీజేపీ అనుకూలమైన ఓట్లు తొలిగించారని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఓటర్లు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. కొంత మంది వ్యక్తుల పేర్లు రెండు రాష్ట్రాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నారని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమని తెలిపారు. ఓటు నిర్ణయించడంలో ఆధార్ కార్డుతో అనుసంధానం చేసేలా ఎన్నికల సంఘం ఆలోచిస్తే బాగుంటుందని సూచించారు

## మాధవీలత బుర్ఖా తీసి చూడటం తప్పేం కాదు

- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఎంఐఎం
- చికోటి ప్రవీణ్ విమర్శలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ఎంఐఎం నేతల పనే దొంగ ఓట్లు వేయించడమని బీజేపీ నేత చికోటి ప్రవీణ్ విమర్శలు చేశారు. హైదరాబాద్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మాధవీలత బుర్ఖా తీసి చూడటం తప్పేమీ లేదని ఆయన సమర్థించారు. ప్రశ్నించినందుకే మాధవీలతపై ఎంఐఎం నేతలు దాడికి దిగారని పేర్కొన్నారు. అది కాంగ్రెస్ కాదని, స్కాంగ్రెస్ అంటూ విమపర్శలు చేశారు. ఇదిలా ఉండగా వాస్తవానికి తాను కూడా ఆ పార్లమెంట్ పరిధిలో ప్రచారం చేయాల్సిందని, కానీ బిజీ షెడ్యూల్ వల్లే హైదారాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రచారం చేయలేదని ఆయన చెప్పుకొచ్చారు. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఎంఐఎం పార్టీ మారిందని ఆయన మండిపడ్డారు. కేవంల ఏడు అసెంబ్లీ సీట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఓవైసీ బ్రదర్స్ సంక నాకుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అద్దంకి మూర్ఖంగా మాట్లాడారని, హిందువులను కాంగ్రెస్ అవమానపరుస్తోందని చికోటి ఆగ్రహం వ్యక్తంచేశారు. తమను రాముడి వారసులా? అని ప్రశ్నించాడని, మరి కాంగ్రెస్ నేతలు గాంధీ వారసులా అని ప్రవీణ్ ప్రశ్నించారు. ఎన్నికల బరిలో లేనందుకు తనకు బాధగా అనిపించిందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, బీజేపీ మెజారిటీ సీట్లు సాధించడం ఖాయమని చికోటి ప్రవీణ్ ధీమా వ్యక్తంచేశారు. ట్రిపుల్ తలాక్ ను రద్దు చేయడంతో మైనారిటీ ఓట్లు బీజేపీకి పడతాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

## భూమా అఖిలప్రియ బాడీగార్డ్ పై దాడి





మొదటిపేజీ తరువాయి

ఆయన మరో వ్యక్తితో మాట్లాడుతున్న సమయంలో ఓ కారు అతి వేగంతో దూసుకొచ్చి అతడ్ని ఢీకొట్టింది. నిఖిల్ ఎగిరి కిందపడిపోయాడు.. ఆ వెంటనే ముగ్గురు వ్యక్తులు ఆ కారులో నుంచి బయటకు పరిగెత్తుకొచ్చారు. మారణాయుధాలతో నిఖిల్‌పై దాడి చేశారు.. ఆయన భయంతో వారి నుంచి తప్పించుకుని అఖిలప్రియ ఇంట్లోకి పరిగెత్తారు. దీంతో ఆ ముగ్గురు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. తీవ్రగాయాలతో ఉన్న నిఖిల్‌ను హుటాహుటిన నంద్యాలలోని ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అతడికి ట్రీట్మెంట్ అందిస్తున్నారు.. పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. అయితే గతంలో నంద్యాలలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జరిగిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో టీడీపీ నేత ఏవీ సుబ్బారెడ్డిపై నిఖిల్ దాడి చేయడం కలకలంరేపింది. ఈ క్రమంలోనే నిఖిల్‌పై ఏవీ సుబ్బారెడ్డి వర్గీయులు తిరిగి దాడికి ప్రయత్నించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తం అయ్యారు.. ముందస్తు జాగ్రత్తగా నేతల ఇళ్ల దగ్గర పోలీసుల్ని మోహరించారు. టీడీపీ నేత ఏవీ



సుబ్బారెడ్డి, చంద్రతో పాటు మరో నలుగురిపై ఆళ్లగడ్డ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. 2019 ఎన్నికలకు ముందు నుంచి భూమా అఖిలప్రియ, ఏవీ సుబ్బారెడ్డిల మధ్య విభేదాలు మొదలయ్యాయి.. ఈ క్రమంలో భూమా అఖిలప్రియ తనను హతమార్చేందుకు ఓ గ్యాంగ్‌కు సుపారీ ఇచ్చిందని ఏవీ సుబ్బారెడ్డి ఆరోపించారు.. ఓ ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత కూడా ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. యువగళం పాదయాత్రలో ఏవీ సుబ్బారెడ్డి దాడి ఘటన కలకలంరేపింది.. తాజాగా భూమా అఖిలప్రియ బాడీగార్డ్‌పై హత్యాయత్నం కలకలంరేపింది.

## కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ అసాధారణం

- ఢిల్లీ సీఎం కోర్టును ధిక్కరించేలా మాట్లాడుతున్నారు
- ఆయన బెయిల్ ను దుర్వినియోగం చేస్తున్నారు
- న్యాయమూర్తులు ఈ విషయం ఆలోచించాలి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

మనీలాండరింగ్ కేసులో జైలుకు వెళ్లిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఒక జాతీయ పార్టీ అధినేతగా ఉన్న ఆయన.. ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తూ సుప్రీంకోర్టు జూన్ 1 వరకు బెయిల్ మంజూరు చేసింది. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు అసాధారణంగా కనిపిస్తోందన్నారు. ఓ వార్తా సంస్థకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిస్తే తాను మళ్లీ జైలుకు వెళ్లాల్సిన అవసరం రాదని కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై అమిత్ షా మండిపడ్డారు. 'కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు సుప్రీంకోర్టును ధిక్కరించడమే అవుతుంది. ఏదైనా కేసులో దోషులుగా ఉన్నవారు ఎన్నికల్లో విజయం సాధిస్తే.. దోషులుగా తేలినవారిని న్యాయస్థానం జైలుకు పంపదని చెప్పేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. బెయిల్‌ను ఎలా ఉపయోగించుకుంటున్నారో లేదా దుర్వినియోగం చేస్తున్నారో మధ్యంతర బెయిల్ ఇచ్చిన న్యాయమూర్తులు ఆలోచించాలి'' అని షా పేర్కొన్నారు. తిహాడ్ జైల్లో కెమెరాల ద్వారా తన కదలికలు ప్రధానమంత్రి కార్యాలయానికి చేరుతున్నాయని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను షా కొట్టిపారేశారు. ఆ జైలు పాలన అధికారం దిల్లీ ప్రభుత్వ పరిధిలో ఉందని గుర్తుచేశారు. కేజ్రీవాల్ కావాలనే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కేవలం 22 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తున్న ఆప్.. విద్యుత్ బిల్లులు మాఫీ చేస్తామని దేశమంతటికీ హామీ ఇస్తోందని ఎద్దేవా చేశారు. తక్కువ స్థానాల్లో పోటీ చేస్తూ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటుచేయగలరని ప్రశ్నించారు ''తన అరెస్టు అక్రమమని కేజ్రీవాల్ చెబుతున్నారు. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించలేదు. ప్రచారం నిమిత్తం మధ్యంతర బెయిల్ మాత్రమే ఇచ్చింది. మళ్లీ ఆయన జైలుకు వెళ్లాల్సిందే. ఇది కేజ్రీవాల్‌కు అనుకూల తీర్పు ఎలా అవుతుంది'' అని అమిత్ షా ప్రశ్నించారు.

## సీపీ గెట్ షెడ్యూల్ రిలీజ్

- ఈ నెల 18 నుంచి అప్లికేషన్లు
- జూన్ 17తో గడువు ముగింపు
- జూలై మొదటి వారంలో పరీక్షలు
- సీపీ గెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్(సీపీగెట్) నోటిఫికేషన్ ను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం రిలీజ్ చేశారు. ఉన్నత విద్యామండలి కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో రిలీజ్ చేశారు. ఈనెల 18వ తేదీ నుంచి ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభంకానుంది. కాగా జూన్ 17వ తేదీ వరకు అధికారులు గడువు విధించినట్లు సీపీ గెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి స్పష్టంచేశారు. కాగా లేట్ ఫీజు రూ.500తో జూన్ 25 వరకు, ఆలస్య రుసుము రూ.2000తో జూన్ 30 వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇదిలాఉండగా ప్రవేశ పరీక్ష జూలై మొదటి వారం నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. మొత్తం 294 కాలేజీల్లో 51 పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు నుంచి క్లాసులు నిర్వహించాలని భావిస్తున్నారు. వివరాలకు www.osmania.ac.in, www.ouadmissions.com, www.cpget.tsche.ac.in వెబ్ సైట్లను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్





# నీళ్ల కోసం కొట్లాడుకుంటున్న ప్రజలు

■ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జీ సక్రు

**గార్ల, విశాలభారతి:** చిన్న కిష్టాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని దేశీయ తండా మంగలి తండా ఎస్టీ కాలనీ గ్రామాలలో మంచి నీళ్లు లేక ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్డీ సర్వేలో భాగంగా ఈరోజు ఈ గ్రామాలను న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. గత వారం రోజుల నుండి ప్రజలకు త్రాగు నీరు లేక అల్లాడుతున్నారని కారణం అడిగితే గ్రామపంచాయతీ వారు కరెంటు ట్రాన్స్ఫర్ కాలిందని కరెంటు వారిని అడిగితే మాకు ఏమి సంబంధం లేదు. గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్య మూలంగానే నీరు వదలడం లేదని ఒకరిపై ఒకరు దాటవేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈరోజు గ్రామ ప్రజలు గట్టిగా అడగగా తూతూ మంత్రంగా మంగలి తండా ఎస్టీ కాలనీ గ్రామాలకు నీరు ఇచ్చి ఇచ్చినట్లుగా చేసి వారి కోపాన్ని సల్లార్చారు ఇంకా దేశ తండా గ్రామ ప్రజలకు నీరు అందించలేదుపైగా గ్రామ పంచాయతీ సిబ్బందికి గత నాలుగు నెలల నుండి జీతాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక పాలనలో కూడా సిబ్బందితో పనులు చేయించుకుని వారికి జీతాలు ఇవ్వకపోవడం విచారకరం ఈ పంచాయతీలో పారిశుద్ధ్యం పనులు చేయించడంలో గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ పారిశుద్ధ్యం పనులు చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారు. దూర ప్రాంతాల నుండి రాకపోకలు కొనసాగిస్తూ ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదు, ఇప్పటికైనా తక్షణం ఆ గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని అందించాలని అలాగే గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని వారిని వెంటనే వీధుల్లోకి తీసుకోవాలని లేనియెడల ఆందోళన పూలుకోవాల్సి వస్తుందని అన్నారు.



# రోడ్లపై చెత్త చెదారం.. అవస్తలు పడుతున్న ప్రజలు

■ దుర్వాసనతో అవస్థలు పడుతున్న స్థానికులు
■ పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

**అనంతగిరి, విశాలభారతి:** రోడ్ల వెంబడి చెత్తాచెదారం పేరుకుపోయి అంటువ్యాధులు ప్రబలకుండా గత ప్రభుత్వం లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డ్ లను గ్రామాల్లో నిర్మాణం చేపట్టింది. డంపింగ్ యార్డ్ కు చెత్తను తరలించేందుకు ట్రాక్టర్ను కొనుగోలు చేసి రోజు ట్రాక్టర్ ద్వారా తడి చెత్త పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కి తరలించాల్సి ఉండగా ఇవేవీ పట్టనట్లు మండల పరిధిలోని బొజ్జగూడెం తండ గ్రామంలో రోడ్లపై చెత్తను డంపు చేసి వదిలేసారు.గ్రామానికి వెళ్లే సమీపంలో రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకపోతున్నాయి. దుర్వాసన వెదజల్లుతుందని రైతులు వ్యక్తం చేశారు. డపింగ్ యాడ్ ఉండగా డంపింగ్ యార్డ్ వినియోగించకుండా ఇబ్బందులు రోడ్డు పక్కనే ఇబ్బందులు డ్రంపు చేసి వెళ్తున్నట్లు వెల్లడించారు. మల్టీపర్పస్ ఇబ్బందులు తమ ఇష్టానుసారం డంపింగ్ యార్డ్ లో చెత్తను డంపు చేయకుండా రోడ్లపైనే డ్రంపు చేసి వెళ్తున్నట్టు ఆరోపిస్తున్నారు. పంట పొలాలకు సాగునీరు పారే సవిటి గెడ్డ చెత్తాచెదారంతో నిండింది. అలాగే, కాలువలు పూడుకుపోవడంతో మురుగు ముందుకు పారని పరిస్థితి నెలకొంది. దీంతో అంటు వ్యాధుల భయం వెంటాడుతుందని గ్రామస్తులు వ్యక్తం చేశారు. దీంతో అటుగా వెళ్లేవారు కూడా తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. అధికారులు తక్షణమే ఈ గ్రామాలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అంతా కోరుతున్నారు.



# రాఘవపురంలో కేంద్ర బృందం పర్యటన

**పాలకుర్తి, విశాలభారతి:** మండలంలోని రాఘవపురం గ్రామంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ప్రతినిధులు పర్యటించారు. ఎంపీపీ నల్ల నాగిరెడ్డితో కలిసి గ్రామానికి వచ్చిన బృందం.. ఇంటింటికి తిరుగుతూ ఇంకుడు గుంతలను పరిశీలించారు. అలాగే గ్రామంలో ఉన్న నీటి ఊటలను కూడా పరిశీలించారు. గ్రౌండ్ వాటర్ బాగానే ఉందని కేంద్ర బృందం సంతోషం వ్యక్తం చేసినట్లు ఎంపీడీవో రాములు తెలిపారు. నేషనల్ వాటర్ అవార్డు ఎంపిక కొరకు నీటి వనరులను పరిశీలించేందుకు కేంద్ర బృందం గ్రామానికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ బీజన్ కేటన్ మొహంత,సెంట్రల్ వాటర్ కమిషన్ సబ్ డివిజనల్ ఇంజనీర్ డి చైతన్య, డీఆర్డీవో పీవో వీరన్న, డీఆర్డీఏ సీటీఏ కె.శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, ఎంపీడీవో ఎ.రాములు, గ్రామ కార్యదర్శి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

■ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నేత లింగయ్య యాదవ్



**సూర్యాపేట, విశాలభారతి:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలనీ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల కు రిజర్వేషన్లు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికలు మేని ఫెస్టో లో ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. బీసీల ఓట్ల తోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, బీసీలకు ఇచ్చిన హామీల ప్రకారం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని కోరారు. అదేవిధంగా మంత్రి పదవులు , నామినేటెడ్ పదవులలో బీసీలకు ఎక్కువ శాతం అవకాశం కల్పించాలన్నారు.

# ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

■ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**పాలకీడు, విశాలభారతి:** ఎన్నికలు అయిపోయినందున అధికారులందరూ ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ పార్టీ ముఖ్యుల తో కలిసి పార్టీ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత నెల రోజుల నుంచి ప్రజలు తమకున్న సమస్యలపై వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వెళితే ఎన్నికలు అయ్యేంతవరకు మాకు వీలు పడదని అధికారులు చెబుతూ వస్తున్నారని, ఎన్నికలు అయ్యాక రమ్మనమని తిప్పి పంపి వేశారని గ్రామాలలో అనేక పంచాయతీలు ప్రజా సమస్యలు తిష్ట వేసుకొని కూర్చున్నాయని తక్షణమే వాటిని పరిష్కరించేందుకు మున్సిపాలిటీ తో పాటు పోలీస్ రెవెన్యూ పంచాయితీ రాజ్ శాఖల బాధ్యులు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ పైపులకు ఆన్ ఆఫ్ సిస్టం లేక నీళ్లు వృధాగా పోతున్నాయని అసలే నీరు లేక ప్రజలు అల్లాడుతుంటే మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల వృధాగా పోవటం చాలా బాధాకరమని ఆయన అన్నారు.

రాష్ట్ర మంత్రివర్గం కూడా శాసనసభలో అన్ని విషయాలను చర్చించి ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు, ప్రజల తక్షణ అవసరాలు తీర్చేందుకు కృషి చేయాలని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం వల్ల ప్రస్తుత బస్సులు సరి పోవడం లేదని అందువల్ల బస్సుల సంఖ్య పెంచాలని ఆంధ్రప్రదేశ్ మాదిరి తెలంగాణ లో కూడా వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల ఇంటికిచేర్చాలని, తెల్ల రేషన్ కార్డు పంపిణీలో గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ఇచ్చినట్టుగా, 13 రకాల వస్తువులను ప్రత్యేక బ్యాగ్ లో పెట్టి ప్రజలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకట్, ముంతా సైదులు పాల్గొన్నారు.

# నరేంద్ర దబోల్కర్ హంతకులను కఠినంగా శిక్షించాలి

■ భారత నాస్తిక సమాజం రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య



**పాలకుర్తి, విశాల భారతి:** ప్రముఖ హేతువాది, మానవతావాది డాక్టర్ నరేంద్ర దబోల్కర్ హంతకులను కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. 2013 ఆగస్టు 20న మహారాష్ట్రలోని ఓంకారేశ్వర బ్రిడ్జిపై మార్నింగ్ వాక్ చేస్తున్న నరేంద్ర దబోల్కర్ ను సంఘ్ పరివార్ గూండాలు అత్యంత పాశవికంగా కాల్చి చంపారని అన్నారు. హంతకులైన సచిన్ అందూలే , శరత్ కళాస్కర్లకు పూణేలోని ప్రత్యేక కోర్టు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష విధిస్తూ కీలక తీర్పు ఇచ్చిందన్నారు. హత్యా కేసులో కీలక సూత్రధారులైన వీరేంద్ర తలాకే, అడ్వకేట్ సంజీవ్ పునలేకర్, విక్రమ్ భావే లను కోర్టు నిర్దోషులుగా విడుదల చేసిందని అన్నారు. వారిపై నేరాన్ని నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని, తద్వారా హంతకులను తప్పించే కుట్ర జరిగిందని ఆరోపించారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా దబోల్కర్ సుదీర్ఘకాలం పోరాటం చేశారని, ఆయన కృషి వల్లే అక్కడి ప్రభుత్వం మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. అయితే ప్రధాన నిందితులను తప్పించే కుట్రకు తెర లేపడంతో న్యాయ స్థానాల పట్ల ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందని అభిప్రాయపడ్డారు. దబోల్కర్ హత్యా కేసులో కీలక సూత్రధారులకు శిక్ష పడేలా సుప్రీం కోర్టులో పిటిషన్ వేయాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని సాంబయ్య డిమాండ్ చేశారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలి

■ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** ఎం.ఎల్.సి ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.

బుధవారం ఎం.ఎల్.సి ఎన్నికలపై జిల్లా అధికారులతో ఆదనవు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి వెబెక్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న ఎన్నిక ఉన్నందున జిల్లాలోని ప్రతి డివిజన్ లో ఎక్కడ కూడా ఎం.సి.సి వైలేషన్ కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని , ఎన్నికల నిర్వహణకు సిబ్బందిని సమకూర్చాలని సూచించారు. ఎఫ్.ఎస్.టి బృందలు నిఘా పెంచాలని, అదేవిదంగా 71 పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలు పరిశీలన చేయాలని సూచించారు. ఎం.ఎల్.సి ఎన్నికల నిర్వహణపై 16న గురువారం ఏర్పాటు చేసే సమావేశానికి నోడల్ అధికారులు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ. ఓ అప్పారావు, ఆర్.డి.ఓలు సూర్యాపేట వేణుమాధవ్, హుజూర్ నగర్ శ్రీనివాస్, కోదాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో వ్యవసాయాదికారి ప్రవీణ్ మృతి



**ధర్పల్లి విశాల భారతి** ధర్పల్లి మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్ (40) బుధవారం తెల్లవారు జామున నాలుగు గంటలకు గుండెపోటు రావడంతో అకాల మరణం చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మండలంలో గత 15 సంవత్సరాలుగా రైతులకు అందుబాటులో ఉంటూ, విధులు నిర్వహిస్తున్నారని, ఆయన మృతి తీరనిలోటని అధికారులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని అధికారులతో కలుపుగోలుగా ఉంటూ అన్ని రకాల పనులను సమయస్ఫూర్తిగా చేసే అధికారి ప్రవీణ్ కుమార్ మృతి చెందడం బాధాకరమని ఎంపీపీ సారికా రెడ్డి, జెడ్పిటిసి జగన్, ఎంపీడీవో బాలకృష్ణ, తాహసిల్దార్ మాలతి ఇతర సహచర ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడు ప్రవీణ్ కుమార్ స్వగ్రామం భీంగల మండలం చేంగల్ గ్రామానికి చెందిన వాస్తవ్యులు కాగ స్వగ్రామంలో అంత్య క్రియలు నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

# నారాయణఖేడ్ ఆర్డిఓపై చర్యలు తీసుకోవాలి

■ టీ,ఎస్,టి,టి,ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్య శ్రీకాంత్ నాయక్




**మహబూబాబాద్, విశాలభారతి:** బాధ్యతాయుత ఎన్నికల విధులు నిర్వహించిన ఉద్యోగులకు ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు రావాల్సిన రెమ్యూనరేషన్ మిగిలిన జిల్లాల వారి కంటే తమకు తక్కువ ఇచ్చారని, వారితో సమానంగా ఇవ్వమని అడిగిన ఉద్యోగులపై పోలీసులు లాఠీచార్జి చేయడం హేయమైన చర్యని, అలా చేయడం సరైనది కాదని టీ,ఎస్,టి,టి,ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య శ్రీకాంత్ నాయక్ దీనిని తీవ్రంగా ఖండిస్తూ లాటిచార్జ్ గావించిన అధికారులపై, విచక్షణారహితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



# కట్కూరి లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట, విశాలభారతి**: పట్టణంలోని 6వ వార్డు దాసాయి గూడెం కు చెందిన కట్కూరి మహేశ్వర్ రెడ్డి తల్లిగారు కట్కూరి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం వారి ఇంటికి మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి వెళ్లి లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. మృతురాలి కుమారుడు మహేశ్వర్ రెడ్డిని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ చిలుముల సునీల్ రెడ్డి ఉన్నారు.



# మంత్రి పొన్నం సతీమణి జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి విశాల భారతి** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సతీమణి మంజుల గౌడ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పొన్నం మంజుల గౌడ్ తండ్రి పెద్ది వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఆదరి రవీందర్, కొలుగూరి రాజు, ఊస కోయిల, ప్రకాష్, వైస్ ఎంపీపీ మాదుగుల హేమ్రా, మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# నాయిని శ్రీనివాస్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలి

**బయ్యారం, విశాలభారతి:** మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బయ్యారం నవభూమి విలేకరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీనివాస్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసి పదవి నుండి తొలగించాలని అఖిలపక్షం కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. గత రెండు రోజుల నుండి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్న సంఘటనను గురించి పలు రాజకీయ కుల, సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఒక విలేకరి పై రాజకీయ పార్టీ నాయకులు ఇలాంటి పదజాల వాడడం సమంజసం కాదని వారు అన్నారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా డివిజన్ కార్యదర్శి బిళ్ళకంటి సూర్యంj మాట్లాడుతూ.. పత్రికా స్వేచ్ఛ అనేది భారత దేశంలో చాలా ప్రభావితంగా ఉంది. సమాజం లో మంచినీ గురించి మొత్తం రాసేది ఒక విలేకరని భారత దేశంలో పత్రికకు ఓ మంచి గుర్తింపు ఉందని కానీ అలాంటి పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా కొంతమంది వ్యక్తులు నిజ నిజాలు తెలుసుకోకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం అన్నారు. అదే విధంగా 18 పార్లమెంటు ఎన్నికలు జరుగుతుండగా ఒకరిద్దరి మధ్య గొడవను వక్రీకరించి వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచురించారు. అలా ప్రచురించిన వార్తను చూసిన నవ భూమి రిపోర్టర్ శెట్టి థామస్ అక్కడ ఏం జరిగిందో పూర్తి విషయాన్ని తెలుసుకొని ప్రజలకు నిజ నిజాలు తెలియజేసే ప్రయత్నం చేశాడు. ఇలా చేయడం ద్వారా తమపై ఆరోపణలు వస్తాయేమో అని ఆయన శ్రీనివాస్ రెడ్డి ఇలాంటి వార్తలు ఎందుకు రాశావని దుర్భాషలాడుతూ సామాజిక మాధ్యమాల్లో అసభ్య పదజాలంతో సందేశాలు పంపుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ రెడ్డి అనిచిత వ్యాఖ్యలపై బిజెపి మండల అధ్యక్షుడు రసాల నరేష్ యాదవ్ మాట్లాడుతూ... సమాజంలో విలేకరి పాత్ర అత్యంత కఠినమైన పాత్ర అంత కఠినమైన పాత్రను నిర్వహిస్తూ సమాజం జరిగే అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా చేస్తున్న విలేకరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అనేది సరైన పద్ధతి కాదని ఒకవేళ విలేకరి ఏదైనా పొరపాటు చేసి ఉంటే న్యాయపరంగా చట్ట పరిధిలో తగు చర్యలు చేపట్టాలి గాని ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ముమ్మాటికీ తప్పే అని వారన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, కుల సంఘ నాయకులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# పాస్టర్ గంటెకంపు ఇమ్మానియెల్ కు మాతృ వియోగం

■ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట, విశాలభారతి:** పెన్ పహాడ్ మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామం నందు దూపహాడ్ గ్రామం బాపిస్ట్ చర్చ్ సంఘ కాపరి పాస్టర్ జి. ఇమ్మానియెల్ తల్లి గంటెకంపు మార్తమ్మ అనారోగ్యంతో (70) (మల్లమ్మ) మరణించింది. విషయం తెలుసుకున్న సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ బుధవారం మృతురాలి స్వగ్రామం నారాయణ గూడెం లో గంటెకంపు మార్తమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆమె ఆత్మకూ శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మృతురాలి ముగ్గురు కుమారులైన జానయ్య, సూరయ్య, ఇమ్మానియెల్ (వెంకన్న) ను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, పాస్టర్ కొండేటి లాజర్ పాల్గొన్నారు.



## హొన్నాజీపేట్ సొసైటీ చైర్మన్ గా జనార్ధన్ ఏకగ్రీవ ఎన్నిక

**ధర్పల్లి విశాల భారతి,:**ధర్పల్లి మండలం హొన్నాజీపేట్ సొసైటీ చైర్మన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత నెల 22 ఏప్రిల్ 2024న మాజీ చైర్మన్ మ్యాడారం రాజేందర్ రెడ్డి పై డైరెక్టర్లు అవిశ్వాసం ప్రకటించగా, వైస్ చైర్మన్ తాత్కాలిక చైర్మన్ గా పదవి బాధ్యతలు నిర్వహించగా, ఈ బుధవారం డీ సి ఓ శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజిస్టర్ పోషన్న, మానిటరింగ్ ఆఫీసర్ ఆనంద్ లు డైరెక్టర్లచే ఓటింగ్ నిర్వహించారు. 11 మంది డైరెక్టర్లు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చారు. ఎనిమిదవ సొసైటీ చైర్మన్ గా వెంకంగారి జనార్దన్ ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు భగవాన్ రెడ్డి, మురళి, నాయకులు రవి, గంగారెడ్డి, నారాయణరెడ్డి, జీవన్ రెడ్డి, గంగారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మంగిత్య నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు గణేష్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా 'నీలం మధు' వివాహ వార్షికోత్సవ వేడుకలు

- 'నీలం' మధు దంపతులకు వెల్లువెత్తిన శుభాకాంక్షలు
- భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు



**పటాన్ చెరు, విశాలభారతి:**మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కవిత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య వారు పెళ్ళిరోజును ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. వివాహ వార్షికోత్సవం సందర్భంగా నీలం మధు దంపతులు హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన పెళ్లి రోజు వార్షికోత్సవం జరుపుకున్న నీలం మధుకు శుభాకాంక్షలు తెలిపేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, భారీ సంఖ్యలో తరలివచ్చారు. పూల బొకేలు అందించి, శాలువలతో తమ ప్రియతమ నేతకు సత్కారం చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు, పటాన్ చెరు మాజీ జడ్పీటిసి నాగసాని మాణిక్యం, ఎట్టయ్య,తదితరులు పాల్గొన్నారు.



## భూక్య సురేష్ కు ఓయూ డాక్టరేట్ ప్రధానం

**సికింద్రాబాద్ , విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఇన్ఫర్మాటిక్స్) విభాగంలో యూనివర్సిటీ పీజీ కళాశాల సికింద్రాబాద్ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ భూక్య సురేష్ డాక్టరేట్ పొందారు. ప్రొ.శ్యామ చంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో (గైడ్ షిప్ ) లో , " సెక్యూరిటి అండ్ ఎనర్జి బేస్డ్ పాత్ రౌటింగ్ ప్రొటోకాల్ ఇన్ వైర్లెస్ సెన్సార్ నెట్వర్క్స్ ఫర్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అప్లికేషన్స్ " అనే అంశంపై పరిశోధన పూర్తి చేయడంతో భూక్య సురేష్ కు ఓయూ డాక్టరేట్ ప్రధానం చేశారు. తనకు విద్యా బుద్దులు నేర్పిన అధ్యాపకులకు రుణపడి ఉంటానని, తన దివంగత తల్లిదండ్రులు భూక్య చందర్సాలవ్వ కు డాక్టరేట్ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పి.జి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.రవికుమార్, ప్రొ.మృదుల, ప్రొ.వెంకట్ దాస్, ప్రొ.సురేష్ కుమార్, ప్రొ.నరసింహా, ప్రొ.సుజాత కు అయిన కృతజ్ఞతలు తెలియచేశారు. పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మరియు కుటుంబసభ్యులు అభినందించారు.



## రక్తదానం.. ప్రాణదానం

- పెరుమండ్ల రాజబాబు, పెరుమండ్ల భరద్వాజ

**సైదాపూర్, విశాల భారతి** రక్తదానం ప్రాణదానంతో సమానమని సీనియర్ జర్నలిస్ట్ పెరుమండ్ల రాజబాబు, బీజేవైఎం సైదాపూర్ మండల అధ్యక్షుడు పెరుమండ్ల భరద్వాజ అన్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఓ ఆసుపత్రిలో ఉన్న రోగికి పెరుమండ్ల రాజబాబు, పెరుమండ్ల భరద్వాజ రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం మరొకరి జీవితానికి వెలుగును ప్రసాదిస్తుందని అన్నారు. రక్తదాతలు ప్రాణదాతలతో సమానమని పేర్కొన్నారు. మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరొకరికి ప్రాణదానం చేసినవారవుతారని అన్నారు. రక్తం గ్రూపులు వేరైనా రంగు మాత్రం ఒక్కటేనని, మనిషి దినచర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. నేడు సకాలంలో రక్తం అందక చనిపోతున్నవారు ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతున్నదని, రక్తదాతలు ముందుకొచ్చి రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 26వ సారి రక్తదానం చేసిన పెరుమండ్ల రాజబాబు, 18వ సారి రక్తదానం చేసిన పెరుమాండ్ల భరద్వాజను ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు, పలువురు అభినందించారు.



## సేవా కార్యక్రమాలే తృప్తినిస్తాయి

- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి.

**ముషీరాబాద్,విశాలభారతి:** సమాజం నుండి అన్ని పొందుతున్నప్పుడు ఆ సమాజానికి తిరిగి ఇచ్చే విధంగా సేవ కార్యక్రమాలు చేసినప్పుడే తృప్తి కలుగుతుందని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. బుధవారం గణేష్ చారి జయలక్ష్మి దంపతుల వివాహ మహోత్సవం పురస్కరించుకొని సైనిక్పురిలో సుమారు 100 మంది పారిశుద్ధ కార్మికులకు చీరలు పాయింట్స్ షర్ట్స్ పంపిణీ చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక రోజులను గుర్తుపెట్టుకొని హంగు ఆర్భాటాలకు పోకుండా నలుగురిని ఆదుకునే విధంగా సేవ కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడజా శంకరాచార్య, తాటికొండ శ్రీనివాస్ చారి, పడకండి నరసింహ చారి, అరవింద్ కుమార్ తో పాటు పారిశుద్ధ కార్మికులు వెంకట్, నరసింహ, లలిత, భాగ్యమ్మ, సంగీత తదితరులు పాల్గొన్నారు.






## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో
- ఉచిత వైద్య పరీక్షలు, మందులు పంపిణీ

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్స్ కొంగరి గణేష్ , ముత్యాల నవీన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం ఆనందంగా ఉందన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించినట్లు ఆస్పత్రుల వైద్యులు తెలిపారు. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని. తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మండలంలోని ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫీజిషియన్ డా. ఇబ్రహీం,గైనకాలజిస్ట్ డా. స్వాతి , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## సప్తమి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**విశాలభారతి,మల్కాజిగిరి:**ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కళ్యాణ్ నగర్ లో గల శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం సప్తమి వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ లక్ష్మీగణపతి దేవాలయ కమిటీ సభ్యులు శ్రీమన్నారాయణ, శ్యాంసుందర్, రామచంద్రమూర్తి, భాస్కరరావు, వెంకటరమణ, రాధాకృష్ణ ,భీమశంకర్ , శివరామ కృష్ణ, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మరియు జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, చిన్న యాదవ్, నవీన్ యాదవ్, సూర్య ప్రకాష్, అరుణ్ తేజరావు, శ్రీధర్, భరత్, వైశాలి, సూర్య కుమారి, రజిత, కవిత, స్థానిక కాలనీవాసులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , తదితరులు పాల్గొన్నారు.



## పోచారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ ఎన్నిక

- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్న సభ్యులు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. నూతన దేవాలయ కమిటీ చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ గా పులకంటి వెంకటరామ్ రెడ్డి, కమిటీ సభ్యులుగా వెంకటపురం ఆచారి, తాళ్లపల్లి జంగయ్య, బొడాసు జంగయ్య, పంది మహేందర్, కాటం కృష్ణ, భేగరి జైపాల్ కల్పన, బల్జా శ్రీశైలం, గోరిగే అజయ్, పొట్లచెరువు రాఖేష్, సుంకరి శివ, దాసరి నర్సింహ, మంగలి చిన్న బాలయ్య, ఆండేకార్ దేవేందర్, బట్టి యాదగిరి, తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ కమిటీ పెద్దల, గ్రామస్థుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ దాయి నరేష్ యాదవ్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. భక్తి,శ్రద్ధలతో ఆలయ అభివృద్ధికి పాటుపడుతానని అన్నారు. దేవాలయ అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతామని చెప్పారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. జాతర ఉత్సవాలను కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకం ఉంచి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వంగేటి తిరుమల్ రెడ్డి, ధనంజయ్, గొరిగే కుమార్, ప్రభాకర్ గౌడ్, లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, తాళ్ళపల్లి వెంకటేష్, తదితరులను సలహాదారులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ పులకంటి వెంకటరామ్ రెడ్డి, కమిటీ సభ్యులను కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తాళ్ళపల్లి చిన్న, తుమ్మటి శ్రీశైలం యాదవ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, నల్లబోలు రంగారెడ్డి, తోట్ల శేఖర్ రెడ్డి, సంగిరెడ్డి భూపతి రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

**దేవరుప్పుల విశాల భారతి**మండలకేంద్రానికి చెందిన గోలి కృష్ణారెడ్డి తండ్రి రాజిరెడ్డి(75) బుదవారం తెల్లవారు జామున మరణించగా వారి ఇంటికి వెళ్ళి రాజిరెడ్డి పార్థివ దేహాన్ని దేవరుప్పుల మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్.సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి నర్సయ్య,రెడ్డిరాజుల రమేష్,కారుపోతుల పాపయ్య, తోటకూరి రమేష్,పల్లపు రవి, రెడ్డిరాజుల కిష్టయ్య, కోల ఐలయ్య,గొడిశాల శ్రీను, ఉప్పుల బాబు, కారుపోతుల సోమయ్య,బోనగిరి శ్రీను,మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్,కారుపోతుల యాకస్వామి,రేగటి సోమన్న, తోటకూరి మహేష్,ఆకుల పెద్ద సంతోష్,చిలుకూరి ఉమేష్, లొడాంగి రాజు,చింత,శ్రీకాంత్,పత్తేపురంశేఖర్, కారుపోతుల సురేష్,ఆకుల చిన్న సంతోష్,కారుపోతుల విజయ్, లోడంగి యాకన్న ,కారుపోతుల సతీష్, తదితరులున్నారు.

## విద్యుత్ సంస్థల్లో పదోన్నతులు సమీక్షించాలి

- విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల జేఏసీ డిమాండ్
- ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీకి వినతి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల్లో గత ఏడాదిన్నర కాలం పాటు ప్రమోషన్లను నిలిపివేశారని, విద్యుత్ సంస్థల్లో పదోన్నతులు కల్పించడంపై సమీక్షించాలని విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు విద్యుత్ సంస్థలో ప్రత్యక్ష నియామకాల ద్వారా ఫీడర్ పోస్టుల్లో ఎంపికైన ఉద్యోగుల సీనియార్టీని మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించకపోవడం వల్ల పదోన్నతులు నిలిచిపోయాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వేలాది మంది ఉద్యోగులు పదోన్నతుల కోసం నిరీక్షిస్తున్నారని, గత యాజమాన్యాలు వారి సమస్యలను పరిష్కరించకుండా నాన్చివేత ధోరణతో వ్యవహరించిందని వారు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం కల్పించిన అన్ని పోస్టుల్లో పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఫీడర్ పోస్టుల్లో నేరుగా నియామకమైన జూనియర్ లైన్ మెన్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, సబ్ ఇంజినీర్లు, జూనియర్ అకౌంట్స్ అధికారులు, జూనియర్ పర్సనల్ అధికారులు, జూనియర్ అసిస్టెంట్లు, సెక్యూరిటీ గార్డ్, ఫైర్ మెన్లు, కెమిస్ట్రీలు తదితర ఉద్యోగులకు సంబంధించి సీనియారిటీని మెరిట్ ప్రాధిపదికన నిర్ధారించి పదోన్నతులు కల్పించాలని విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. సీఎండీని కలిసిన వారిలో జేఏసీ చైర్మన్ కోడెపాక కుమార్ స్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్న గౌడ్, వైస్ చైర్మన్ ఆర్ సుధాకర్ రెడ్డి, కోకన్వీనర్ భాను ప్రకాష్, విజయ్ కుమార్ ఉన్నారు.

## విత్తనాలు ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు

- రైతుల ప్రయోజనాలకు భంగం కలిగిస్తే సహించం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



విత్తన సరఫరాలో ఇబ్బంది సృష్టిస్తే ఏ కంపెనీని ఉపేక్షించబోమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలకు భంగం కల్గించే ఏ చర్యని ప్రభుత్వం సహించబోదని తేల్చిచెప్పారు. విధుల్లో అలసత్వం వహించిన అధికారులపైనా చర్యలు తప్పవని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలవారీగా తనిఖీ బృందాలు ఏర్పాటు చేసుకొని విత్తన అమ్మకాలు పర్యవేక్షిస్తూ నకిలీ విత్తనాలకి అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు.2024 ఖరీఫ్‌లో దాదాపు 60.53 లక్షల ఎకరాల్లో పత్తిసాగు అంచనా వేసినట్లు చెప్పిన తుమ్మల అందుకు సరిపడా బోల్‌గార్డ్ బీజీ2 పత్తి విత్తనాలు మే చివరి నాటికి రైతులకి అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. ప్రపంచ మార్కెట్‌లో ప్రత్తి ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈసారి విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని అన్నారు. గత ఏడాది 90 లక్షల ప్యాకెట్లు అమ్ముడుపోగా ఈసారి 120 లక్షల ప్యాకెట్లు మార్కెట్‌లో అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. బీజీ2 విత్తన ప్యాకెట్ గరిష్ఠ ధర 864 రూపాయలుగా కేంద్రం నిర్ణయించిన రాష్ట్రంలో ఎవరైనా అంతకంటే ఎక్కువకి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

5

గురువారం,
16.05.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily





# అభిషేక్ బచ్చన్, ఏఆర్ రెహమాన్‌తో మమ్ముట్టి..

మాలీవుడ్ మెగాస్టార్ మమ్ముట్టి నటిస్తోన్న తాజా చిత్రాల్లో ఒకటి టర్బో . వైశాక్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మే 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ వేగం పెంచింది మమ్ముట్టి టీం. టర్బో చిత్రాన్ని హోం బ్యానర్‌పై మమ్ముట్టి నిర్మిస్తున్నాడు. టర్బో ట్రైలర్ ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే 3.25 మిలియన్ల రియల్ టైం వ్యూస్‌తో.. ఎక్కువ మంది వీక్షించిన మమ్ముట్టి ట్రైలర్‌గా అరుదైన రికార్డు నమోదు చేసింది. కాగా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న మమ్ముట్టి బాలీవుడ్ స్టార్ యాక్టర్ అభిషేక్ బచ్చన్, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్‌తో కలిసి ఫొటోలు దిగాడు. ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ కమ్ యాక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్ డైరెక్షన్‌లో కూడా ఓ సినిమాకు సంతకం చేశాడు మమ్ముట్టి. గౌతమ్ మీనన్ డైరెక్ట్ చేస్తున్న తొలి మలయాళ సినిమా ఇదే కావడంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. బజూకతోపాటు మరో సినిమాను కూడా లైన్‌లో పెట్టాడు మమ్ముట్టి.



# డబుల్ ఇస్మార్ట్
## దిమాకికిరికిరి టీజర్ రిలీజ్

ఉస్తాద్ రామ్ పోతినేని, సెన్సేషనల్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తమ మ్యాసీవ్ బ్లాక్ బస్టర్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్‌తో అలరించబోతున్నారు. టైటిల్ సూచించినట్లుగా 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ప్రీక్వెల్‌కు రెట్టింపు మ్యాడ్ నెస్ గా ఉండబోతోంది. డైనమిక్ స్టార్ రామ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ 'డబుల్ ఇస్మార్ట్' దిమాకికిరికిరి టీజర్ విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ఒక ల్యాబ్‌లో ఉన్న హీరో పాత్రను తన చుట్టూ ఉన్న కొంతమంది శాస్త్రవేత్తలతో వివరించే వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారంభమైంది. రామ్ ఉస్తాద్ ఇస్మార్ట్ శంకర్ అలియాస్ డబుల్ ఇస్మార్‌ట్‌గా అదరగొట్టారు. అతను కిరాక్ అమ్మాయిలతో ఫ్లర్ట్ చేస్తాడు, ఖతర్నాక్ బీట్ కోసం అడుగులు వేస్తాడు. కావ్యా థాపర్ కథానాయికగా పరిచయమైంది. సంజయ్ దత్ బిగ్ బుల్ గా పవర్ ఫుల్ ఎంట్రీ ఇచ్చాడు. క్లైమాక్స్ అద్భుతంగా వుంది. ఇస్మార్ట్ శంకర్ మాదిరిగానే, డబుల్ ఇస్మార్ట్ కూడా స్పిర్చువల్ టచ్ కూడిన మ్యాసీవ్, యాక్షన్‌ప్యాక్డ్ క్లైమాక్స్ సీక్వెన్స్ లు ఉండబోతున్నాయి. అద్భుత శివలింగం, క్లైమాక్స్ ఫైట్ జరిగే భారీ జనసమూహం గూస్‌బంప్‌లను తెప్పించింది. టీజర్ ఖచ్చితంగా డబుల్ ఇంపాక్‌ట్‌తో ఇస్మార్ట్ మ్యాడ్ నెస్ ని రగిల్చింది. ప్రేక్షకులకు డబుల్ డోస్ యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ ఉల్లాసాన్ని ఆస్వాదించారు. పూరి జగన్నాథ్ మరోసారి తన హీరోని బెస్ట్ స్టైలిష్, మాస్ , యాక్షన్‌ప్యాక్డ్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు. యూనిక్ హైదరాబాదీ యాసలోని వన్‌లైనర్లు ఆద్యంతం అలరించాయి. అతని టేకింగ్ చాలా స్టైలిష్‌గా ఉంది. కంటెంట్ డబుల్ యాక్షన్, డబుల్ ఎనర్జీ ,డబుల్ ఫన్‌తో టైటిల్‌కు అనుగుణంగా వుంది. రామ్ డబుల్ ఇస్మార్‌ట్‌ని రెట్టింపు నైపుణ్యంతో అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. అతని ఎనర్జిటిక్ యాక్టింగ్, ఆన్ స్క్రీన్ చరిష్మా ఎక్స్ ట్రార్డినరీ గా వుంది. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ చిత్ర దిమాకికిరికిరి టీజర్ సినిమా పట్ల ఉత్సాహాన్ని పెంచింది. డబుల్ ఇస్మార్ట్ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.

# 'సత్యభామ' మ్యూజికల్ ఈవెనింగ్ నేడే

టాలీవుడ్ బ్యూటీ కాజల్ అగర్వాల్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సత్యభామ . సుమన్ చిక్కాలా డైరెక్షన్‌లో Kajal 60గా తెరకెక్కుతున్న సత్యభామ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ గ్లింప్స్.. నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన నవీన్‌చంద్ర, కాజల్ జర్నీతో శ్రేయాఘోషల్ మృదువైన వాయిస్‌తో సాగే కల్లారా సాంగ్ నెట్టింట సందడి చేస్తోంది. కాగా ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌లో సత్యభామ మ్యూజికల్ ఈవెనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. వెతుకు వెతుకు సాంగ్‌ను లాంఛ్ చేయనున్నారు. ఈవెంట్ Sattva Knowledge Cityలో నేడే సాయంత్రం 6 గంటల నుంచి షురూ కానుంది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో ఈ పాట పాడారని కాజల్ అప్‌డేట్ ఇస్తూ వీడియో షేర్ చేసింది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీని శశి కిరణ్ టిక్కా నిర్మిస్తున్నారు.. మేకర్స్ రీసెంట్‌గా కాజల్ స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తున్న విజువల్స్‌తో డిజైన్ చేసిన వీడియోను షేర్ చేస్తూ.. సినిమాను మే 17న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ఈ చిత్రంలో కాజల్ భయంతో పరిచయం లేని సత్యభామ అనే పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు గ్లింప్స్, టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. కాజల్ అగర్వాల్ మరోవైపు శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో వస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2తోపాటు హిందీలో ఉమ చిత్రంలో నటిస్తోంది.





# "బడ్డీ" సినిమా నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "బడ్డీ". గాయత్రి భరద్వాజ్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. శామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. యూత్ ఫుల్ లవ్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ రోజు "బడ్డీ" సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఆ పిల్ల కనులే..' రిలీజ్ చేశారు. హిప్ హాప్ తమిళ ఈ పాటను బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. సాయి హేమంత్ లిరిక్స్ అందించగా హిప్ హాప్ తమిళ తో కలిసి సంజిత్ హెగ్డే, ఐరా, విష్ణు ప్రియ రవి పాడారు. 'ఆ పిల్ల కనులే, చూశాక తననే ఊహల్లో ఎగిరే మైకంలో మునిగే , మైకంలో తేలే, మబ్బులు తాకే, ఇద్దరి కథ ఇక మొదలాయే, నింగి నేల కలిశాయో, ఊసులేవో పలికాయో..' అంటూ మంచి రొమాంటిక్ నెంబర్ గా సాగుతుందీ పాట. చిత్రీకరణ పూర్తి చేసుకున్న "బడ్డీ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు.



# హిట్టో..పట్టో ముందే తెలిసిపోతుంది!

సినిమా విజయం...సాధిస్తుందా? అపజయం సాధిస్తుందా? అన్న దానిపై ఎవరి అభిప్రాయం వారికుంటుంది. కొన్ని సినిమాలు సెట్స్ లో ఉండగానే ఔట్ పుట్ చూసుకుని హిట్ అవుతుందా? పోతుందా అని చెప్పేవారు లేకపోలేదు. ఈ విషయంలో విక్టరీ వెంకటేష్ ఎక్స్ పర్ట్. కొన్ని సినిమాల ఫలితం తెలియాలంటే రిలీజ్ వరకూ ఆగాల్సిన పనిలేదని..షూటింగ్ పూర్తయిన తర్వాతే చెప్పొయొచ్చని ఓ సందర్భంలో తన అనుభవాన్ని పంచుకున్నారు. ఇదే కోవలో మిగతా హీరోలు ..దర్శకులు కూడా ఫలితం విషయంలో ఓ అంచనాకి వచ్చేస్తారు. కానీ కమిట్ అయిన సినిమాని మధ్యలో వదిలేయలేరు కాబట్టి పూర్తి చేసి రిలీజ్ చేస్తుంటారు. ఇలాంటి సినిమాలు ఎన్నో ఉన్నాయి. స్టార్ హీరోల నుంచి యంగ్ హీరోల వరకూ అంతా ఇలాంటి అనుభవాలు చూసిన వాళ్లెంతో మంది. ఇక సినిమా పోయిం దంటే? ఆ ప్రభావం దర్శక-హీరోలపైనే ఎక్కువగా పడుతుంది. ప్రధానంగా విమర్శలు ఎదుర్కోవాల్సింది వాళ్లే. కొన్ని సందర్భాల్లో ఫ్లాప్ లు హీరో-దర్శక-నిర్మాతల మధ్య దూరాన్నిసైతం పెంచుతాయి. ఇలాంటి ఘనటలు ఎన్నో ఉన్నాయి. తాజాగా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ కూడా తన అంచనాని చెప్పే ప్రయత్నం చేసింది. `మహానటి` షూటింగ్ పూర్తయిన తర్వాత ఆ అనుభవాలు.. పాత్రని మర్చిపోవడం చాలా కాలం పాటు జరగలేదంది. ఆ ఎమోషన్ ఎంతో కాలం వెంటాడింది. ఆ సినిమా కంటే ముందు తర్వాత చాలా సినిమాలు చేసాను. కానీ ఏది అంతగా కనెక్ట్ అవ్వలేదు. అప్పుడే అనిపించింది సినిమా హిట్ అవుతుందా? ఫ్లాప్ అవుతుందా? అన్నది ఆ ఎమోషన్ ఆధారంగా కొంతవరకూ గెస్ చేయవచ్చు. ఏ సినిమాలో పాత్రలు బలంగా పండాయంటే ఆ ఎమోషన్ కొంత కాలం పాటు ట్రావెల్ అవుతుంది. షూట్ నుంచి బయటకు వచ్చన తర్వాత కూడా ఎమోషన్ కొనసాగిందంటే ఆసినిమా మంచి ఫలితం సాధిస్తుందని అర్దం. అలాగని ప్రతీ సినిమా విషయంలో ఇలాగే జరగాలనేం లేదు. కొన్నిసార్లు నా అంచనా కూడా తప్పొచ్చు. అలాంటి అనుభవాలు లేకపోలేదు` అనేసింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.